www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 సంచిక : 33 13-5-2024 పుటలు : 8


## విజయవంతంగా ఏడాదిపాలన పూర్తయిన సందర్భంగా వార్షిక నివేదిక (మే 2023 - మే 2024)

### - నన్నయ వీసీ పద్మరాజుకి ప్రశంసలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీగా ఆచార్య కె. పద్మరాజు బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా శుక్రవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హాజరయ్యారు. వీసీ ఆచార్య పద్మరాజు పాలనలో నన్నయ విశ్వవిద్యాలయ వార్షిక ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేసిన పూర్వ ఉపకులపతులను జ్ఞాపకం చేసుకున్నారు. వీసీ పదవిని హెూదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి విశ్వవిద్యాలయ ఔన్నత్యాన్ని పెంచామన్నారు. 13,14,15 స్నాతకోత్సవాలను విజయవంతగా నిర్వహించి గవర్నర్ చేతుల మీదుగా శ్రీమతి సుధామూర్తికి గౌరవ డాక్టరేట్ అందించామన్నారు. పీఎం ఉషా పథకంలో రూ. 20 కోట్లు మంజూరు కావడం హర్షనీయమని విశ్వవిద్యాలయ ప్రగతికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, నన్నయ, రాజరాజనరేంద్ర సహస్రాబ్ది ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. సిబ్బంది అంతా తమ విధులను త్రికరణ శుద్ధిగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రెండేళ్ళ కాలంలో నూతన భవనాలు నిర్మిస్తున్నామని, అన్ని వసతులు కల్పించి విధుల నిర్వాహణకు చక్కని వాతావరణం ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్సిటీలో సెంట్రల్ లైటింగ్, వైఫై సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. నూతన భవనాలు, నూతన కోర్సులు, నూతన అధ్యాపకులతో రానున్న కాలంలో మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ నిత్యం విశ్వవిద్యాలయ అభివృద్ధికి వీసీ పద్మరాజు కృషి చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంలో విజయవంతంగా పరిపాలన అందించి నూతన భవన నిర్మాణాలకు కృషి చేస్తున్నారని తెలిపారు. 35 సంవత్సరాలు అపార అనుభవం కలిగిన పద్మరాజు విజ్ఞానవంతుడుగా విశ్వవిద్యాలయాన్ని సుస్థిర అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. పీఎం ఉషా పథకంలో రూ.20 కోట్లు మంజూరు కావడానికి విశేష కృషి చేసారని చెప్పారు. రూసా నుండి ఎనిమిది ప్రోజెక్టులు విశ్వవిద్యాలయానికి రావడం హర్షనీయమని తెలిపారు. ఎవరిని నొప్పించకుండా విశ్వవిద్యాలయ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న అనుభవజ్ఞుడు వీసీ పద్మరాజు అని కొనియాడారు.

అకడమిక్ డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ మాట్లాడుతూ అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ లలో వీసీ పద్మరాజు తనదైన ముద్రవేసుకున్నారని అన్నారు. భవన నిర్మాణాలు, పీఎం ఉషా నిధులు తీసుకురావడం సి.ఎ.ఎస్. ప్రమోషన్స్ వంటి విషయాలను ఉదాహరించారు.

సీడీసీ డీన్ ఆచార్య కె.శ్రీరమేష్ మాట్లాడుతూ వీసీ పద్మరాజు విశ్వవిద్యాలయ సుస్థిరాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. తక్కువ కాలంలోనే ఎక్కువ అభివృద్ధి సాధించారని రానున్న కాలంలో వాటి ఫలితాలు విశ్వవిద్యాలయం పొందుతుందన్నారు.

డీన్ సైన్స్ ఫ్యాకల్టీ ఆచార్య వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన భవనాలు, నూతన కోర్సులను ఏర్పాటు చేసి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అందరినీ కలుపుకొని సమష్టిగా విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.

ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి మాట్లాడుతూ ఏడాది కాలం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా వీసీ పద్మరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. వీసీ, రిజిస్ట్రార్ లు వచ్చి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు అందించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో సుగుణాలతో యునిక్ వీసీగా పద్మరాజు సేవలందిస్తున్నారని అభినందించారు.

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని మౌలిక వసతులు సమకూర్చారని అన్నారు.ఏఐ డేస్ వంటి కార్యక్రమాలలో అధ్యాపకులను భాగస్వామ్యం చేశారని తెలిపారు. పీఎం ఉషా భవనం విశ్వవిద్యాలయ అభివృద్ధికి చిహ్నంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విలువలతో విశ్వవిద్యాలయం నడుస్తుందని డా.సుధమూర్తి మాటలను గుర్తు చేశారు.రెండు రోజుల్లో జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ వేదికను సిద్ధం చేశారన్నారు.

ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజ్ భవన నిర్మాణం వీసీ పద్మరాజు నాయకత్వంలో జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంజనీరింగ్ ల్యాబ్స్ అభివృద్ధికి, అడహాక్ ఫ్యాకల్టీ భర్తీకి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇంజనీరింగ్ కాలేజ్ కోర్సులలో విద్యార్థుల ప్రవేశాలు పెంచారని తెలిపారు.

తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంగణంలోని భవన నిర్మాణానికి, అభివృద్ధికి కృషి చేసిన వీసీ పద్మ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆచార్య ఎం.కమలకుమారి మాట్లాడుతూ కాకినాడ క్యాంపస్ లోని గర్ల్స్ హాస్టల్, రోడ్ల నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. పని చేసే వారిని నిత్యం ప్రోత్సహిస్తారని అభినందనలు తెలిపారు.

రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ డీన్ ఆచార్య కె.రమణేశ్వరి మాట్లాడుతూ వీసీ పద్మరాజు పాలనను జీవ పరిణామ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ అనేక ప్రగతి విషయాలను తెలియజేశారు. వీసీ పద్మరాజు కృషితో పీఎం ఉషా పథకంలో నిధులు రావడం జాతీయ స్థాయిలో చాలా గుర్తింపు వస్తుందన్నారు.

ఆచార్య కె.వి.రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఏడాది కాలంలో సాధించిన విజయాలు వీసీ పద్మరాజు నాయకత్వానికి చిహ్నామన్నారు. నన్నయ నందనవనంలో జరుగుతున్న ప్రగతిని పద్యరూపంలో గానం చేసి అభినందనలు తెలియజేశారు.

ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రయోజనం కోసం పని చేసే వీసీ పద్మరాజు అని, వీసీ పదవికి పద్మరాజు వన్నె తెచ్చారని అన్నారు. హృదయంలో నిజయితీతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

డా.వి.పెర్సిస్ మాట్లాడుతూ ఉత్తమ అధ్యాపకులుగా వీసీ పద్మరాజు విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ గా వివిధ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేశారని, నిత్యం పర్యవేక్షిస్తు ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.

ఆచార్య డి.కళ్యాణి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి త్రికరణ శుద్ధిగా కృషి చేస్తున్నారని, వాటి ఫలితాలను విశ్వవిద్యాలయం చూస్తుందని వీసీ పద్మరాజు నాయకత్వాన్ని ప్రశంసించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత లక్ష్యాలతో విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.

ఆచార్య ఎన్.ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఇంటెలిజెన్స్,లెర్నింగ్, అనుభవం వంటి ఉత్తమ లక్షణాలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.

డా.జె.హరిణి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న పద్మరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

డా.జి.చంద్రకళ మాట్లాడుతూ ఖర్చు చేసే ప్రతీ రూపాయిని క్షుణంగా పరిశీలిస్తారని అన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పర్మినెంట్ పోస్టులు పెంచే విధంగా కృషి చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆకాంక్షించారు.

అనంతరం ఏడాది కాలం విజయవంతంగా పాలన అందించిన వీసీ పద్మరాజును విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సన్మానించి అభినందించారు.

## ఉపకులపతి ఉవాచ



అందరి సమష్టి కృషి ఫలితంగా విశ్వవిద్యాలయం ఇప్పటికే 12B, ISO,AICTE, NAAC గ్రేడింగ్ గుర్తింపులను సాధించుకుంది. ఈ గుర్తింపులు విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తాయి. ఈ గుర్తింపులు సాధించడానికి కృషి చేసిన అధికార,సిబ్బంది యంత్రాంగానికి అంతటికి శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

నిరంతర పరిశ్రమ, సాధనలే అభివృద్ధికి సోపానాలు.అమలు చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి ఆలోచనా శక్తివంతమైందే. మన అందరి ఆలోచనలు కలిసి ఆచరణలోకి రావడమే విశ్వవిద్యాలయ అభివృద్ధి. రేపటి పరిపక్వతని ఈరోజు విద్యార్థులకు అందించగలిగితే గొప్ప భవిష్యత్తు వారికి స్వాగతం పలుకుతుంది. విద్యా వ్యవస్థలో ఇదే మనం చేయగలిగిన పని.

ఏడాది క్రితం బాధ్యతలు తీసుకున్న తర్వాత విద్యార్థులకందరికీ తరగతి గదులు ఉండాలని, వసతి సౌకర్యాలు కలగాలని ఆ దిశగా ఆలోచన చేసి ప్రస్తుతం సౌకర్యాల కల్పనలో, భవన నిర్మాణాల్లో మనం పురోగతిని సాధించుకోగలిగాం. ప్రముఖ సంస్థలతో అవగాహన ఒప్పందాలను చేసుకోవటం ద్వారా విద్యా ఉపాధి శిక్షణ సౌకర్యాలను కలిగించే ప్రయత్నాలు చేయగలిగాం.

13,14 మరియు15వ స్నాతకోత్సవం పూర్తిచేశాం.శ్రీమతి సుధా మూర్తి గారికి గౌరవ డాక్టరేట్ ని అందించాం.

CAS ప్రమోషన్‌లను పూర్తి చేసి,పదిమంది అధ్యాపకులకు ప్రమోషన్‌లు అందించాం. సౌత్ వెస్ట్ జోన్ AIU వెయిట్ లిఫ్టింగ్ పోటీలను పురుషులు మరియు మహిళలకు విజయవంతంగా నిర్వహించాం. ఇందులో 11 రాష్ట్రాల నుండి 1000 మంది పోటీదారులు మరియు 200 మంది అధికారులు పాల్గొన్నారు.

CSIR ఫ్లాగ్‌షిప్ ఆర్గనైజేషన్ CFTRI మైసూరుతో MOU కుదుర్చుకోవటం, ఈ విద్యా సంవత్సరంలో M.Sc ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రారంభించాం.

ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుని అనుబంధ కళాశాలల విద్యార్థులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి %ూఖచీఖ% ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేసాం.

CSIR ల్యాబ్ CTRIతో అవగాహన ఒప్పందాన్ని నమోదు చేసి, రెండు పరిశోధన ప్రాజెక్టులకు అనుమతి పొందాం. APPSC & UPSC పరీక్షల కోసం IAS అకాడమీ మరియు శిక్షణ క్యాంపస్ విద్యార్థులతో అవగాహన ఒప్పందాన్ని నమోదు చేసాం.

విద్య అంతర్జాతీయీకరణలో భాగంగా విద్యార్థి మరియు సిబ్బంది మార్పిడి కోసం మలేషియాలోని లింకన్ యూనివర్సిటీ మరియు ఫార్మోసా యూనివర్సిటీ, తైవాన్‌లతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం.

PM USHA పథకం యూనివర్సిటీకి రూ.20 కోట్లు మంజూరు చేసింది.దేశంలోని 52 విశ్వవిద్యాలయాలలో ఒకటి.

ప్రభుత్వం ఆమోదం పొందడం ద్వారా 28.8 కోట్ల విలువైన రెండు అసంపూర్ణ భవనాల నిర్మాణాన్ని ప్రారంభించాం.

8.5 కోట్లతో MSN PG సెంటర్ కాకినాడలో CC రోడ్లు, కొత్త బాలికల హాస్టల్, డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రారంభించాం.

5 కోట్లతో తాడేపలిగూడెంలోని పీజీ సెంటర్‌లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్‌ల నిర్మాణాన్ని ప్రారంభించాం. TP గూడెంలో కొత్త ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించేందుకు DPR మరియు ప్రతిపాదనలు పంపించాం.

ఖేలో ఇండియా పథకం కింద 8.5 కోట్ల విలువైన ఇండోర్ స్టేడియం మరియు స్విమ్మింగ్ పూల్ పూర్తి కావస్తోంది.రెండు కొత్త హాస్టల్‌లు ఒకటి బాలుర కోసం మరియు ఒకటి బాలికల కోసం పూర్తవుతున్నాయి.ఈ విద్యా సంవత్సరంలో ఆక్యుపెన్సీకి సిద్ధంగా ఉన్నాయి.

విద్యార్థి సర్వాంగీణ వికాసానికి చేయగలిగిన ప్రయత్నాలన్నీ సఫలీకృతం కావాలని, మీ అందరి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయగలుగుతానని నేను విశ్వసిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఆచార్య కె.పద్మరాజు

# సంపాదకీయం



## విద్యావృక్షం!

చెట్టు ప్రగతికి మెట్టు. ప్రాణుల విశ్రాంతికి ఆటపట్టు. కొమ్మల్ని విస్తరించి పదిమందికి నీడనిస్తుంది. రాళ్ళను విసిరిన వారిపై పువ్వుల్ని వర్షిస్తుంది. కర్రలతో కొట్టిన వారికి పళ్ళను అందిస్తుంది. సాయంత్రానికి తన గూటికి పక్షులు ఇంకా చేరలేదేమని చలించిపోతుంది. అవి ఇంటికి చేరగానే కదలకుండా శాంతినిస్తుంది. ఇది చెట్టు సహజ లక్షణం.

విద్యయా అమృతమశ్నుతే!. విద్య ద్వారా అమృతత్వం లభిస్తుందని. అమృత ఫలాల్ని అందిస్తుందని అర్థం. పద్దెనిమిదేళ్ళ క్రితం నన్నయ విశ్వవిద్యాలయం అనేది రాజమహేంద్రవరంలో నాటిన మొక్క నేడు మహా వృక్షం రూపాన్ని దాల్చుతోంది.

విశ్వ విద్యాలయం కొన్ని వ్యవస్థలతో, కొన్ని కోర్సులతో ప్రథమ ఉపకులపతి ఆచార్య కె.నిరూపారాణి గారి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వేదికైంది. మరికొన్ని అద్దె భవనాల్లో తరగతులు మొదలయ్యాయి.

రెండవ ఉపకులపతి ఆచార్య పసలపూడి జార్జ్ విక్టర్ గారు రోడ్లు, భవన నిర్మాణాలు ప్రారంభించారు. రావి,వేప,మర్రి వృక్షాలను ప్రణాళికాబద్ధంగా ఏళ్ళపాటు నీడనివ్వటానికి సిద్ధం చేశారు. ఉభయ గోదావరి జిల్లా కళాశాలలను విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలుగా మార్చారు. ఆయన పడిన తపనలో ప్రతిమట్టి రేణువులో ఆయన పాద స్పర్శ ఉంటుంది.

మూడవ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడుగారు మరి కొన్ని భవనాలకు, కోర్సులకు, ప్రయోగశాలలకు, విద్యార్థుల వసతి భవనాలకు అంకురార్పణ చేశారు. విశ్వవిద్యాలయానికి 12బి స్టేటస్ తీసుకువచ్చారు. కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల్ని నన్నయకు అనుబంధం చేశారు.

ఆయా సందర్భాలలో అదనపు బాధ్యతలు స్వీకరించిన ఆచార్య బీలా సత్యనారాయణ గారు, ఆచార్య అల్లం అప్పారావు గారు, ఈ.ఎన్.ధనంజయరావుగారు, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీలు, ఆచార్య సుంకరి రామకృష్ణారావు గారు,ఆచార్య ఏ.వి.ప్రసాదరావు గారు, ఆచార్య పి.సురేష్ వర్మ గారు,ఆచార్య జి.వి.ఆర్. ప్రసాదరాజు గారు తమవంతు కర్తవ్యాల్ని నిర్వహించారు.

నాల్గవ ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావుగారు విశ్వవిద్యాలయాన్ని మహా విద్యావృక్షంగా ఎదగడానికి కావలసిన అవసరాలను గుర్తించారు. ముందుగా ఏ.ఐ.సి.టి.ఇ., ఐ.ఎస్.ఓ.,న్యాక్ గ్రేడ్ గుర్తింపులను తీసుకొచ్చారు. ప్రపంచం కోవిడ్ సంక్షోభంలో చిక్కుకున్న సందర్భంలో అందరూ ఇంటికి పరిమితమైతే సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాభివృద్ధికి మలుచుకుని విద్యార్థులకు,ఆచార్యులకు, పరిశోధకులకు ఉపయుక్తంగా అన్ని విభాగాలతో వందకు పైగా వెబినార్స్ నిర్వహించి స్తబ్దతను ఛేదించారు. అనుబంధ కళాశాలల్లో నిర్వహింపజేసినవి అపరిమితం. విశ్వవిద్యాలయంలో నూతన విభాగాలను ప్రారంభించారు.

ఐదవ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు గారు ప్రముఖమైన వివిధ సంస్థలతో విశ్వవిద్యాలయానికి అవగాహన ఒప్పందాలను చేసుకొని విద్యార్థులకు ప్రయోజనకరమైన కార్యక్రమాలను చేపట్టారు. అన్ని కోర్సులకు తరగతి గదులు, విద్యార్థులకు వసతి సౌకర్యాలు ఉండేలా కళాశాల భవనాలు, హాస్టల్ భవనాలు,కాకినాడ తాడేపల్లిగూడెం ప్రాంగణాలలో రోడ్లు భవన నిర్మాణాలను వేగవంతంగా చేయించే పనిలో ఉన్నారు. విశ్వవిద్యాలయాభివృద్ధికి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది.

విద్యావేత్తలైన ఈ మహనీయుల కృషి వలన వచ్చే విద్యాఫలాలు విశ్వవిద్యాలయాభివృద్ధికి మరింత దోహదం చేసి గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి కారణమవుతాయని,
ఆదికవి నన్నయ భట్టారకుల పేరుతో వెలసిన ఈ వృక్షం క్షణ క్షణం
శాఖోపశాఖలుగా విస్తరించి విద్యార్థుల భవిష్యత్తుకు నీడను, ఫలాలను అందిస్తుందని ఆకాంక్షిద్దాం!!

# రూ.37.78 కోట్లతో అభివృద్ధి పనులు

## భవన నిర్మాణాలకు మోక్షం
## ఏడాది పాలనలో వీసీ పద్మరాజు సాధించిన విజయం ప్రశంసలు




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో వీసీ ఆచార్య కె.పద్మరాజు భవన నిర్మాణాలు చేపట్టి నూతన అధ్యాయాన్ని లిఖిస్తున్నారు. కొన్నాళ్లుగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను రూ. 37.78 కోట్లతో తిరిగి ప్రారంభించారు. రాజమహేంద్రవరం ప్రా%శీ%గణంలో నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను రూ.30.28 కోట్లతో పున:ప్రారంభించారు. కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లోని రూ.3 కోట్లతో రోడ్ల నిర్మాణానికి, రూ. 4.5 కోట్లతో నూతన మహిళా వసతి గృహ నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో నాణ్యమైన ఉన్నత విద్యను అందించడానికి, నూతన కోర్సులు ఏర్పాటు చేయడానికి భవనాల అవసరతను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో పనులు చేపట్టిన వీసీ ఆచార్య కె.పద్మరాజు ను విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ప్రశంసిస్తున్నారు. విశ్వవిద్యాలయ ప్రాగణంలో శరవేగంగా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఏడాది కాలంలోనే భవన నిర్మాణ పనులకు ఆమోదం తీసుకురావడం, పనులు ప్రారంభించి, నిర్మాణలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించడం తో ప్రాంగణ రూపం మారింది. ఏళ్ళ తరబడి వెక్కిరించిన మొండి గోడలు తక్కువ కాలంలోనే భవన రూపాలను అద్దుకున్నాయి.




Boys hostel


Engineering college







# వీసీ ఆచార్య పద్మరాజు పర్యటనలు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె పద్మరాజు ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలలో హాజరై విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి అంశాలను తెలియజేస్తున్నారు. వాటిలో కొన్ని కార్యక్రమాలను మీ ముందుకు తీసుకు వస్తున్నాం.


గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన విసి


ఏపీ ప్లానింగ్ బోర్డు సమావేశం


మైసూరులో సి ఎఫ్ టి ఆర్ ఐ డైరెక్టర్లతో సమావేశం



కాశ్మీర్ లో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ సమావేశం



ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ప్రోగ్రాం ఆదిత్య కాలేజ్


అంతర్జాతీయ తెలుగు మహాసభలు



నేషనల్ స్కిల్ సమావేశం వైజాగ్



హయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మిట్ నేపాల్



ఏఐ డేస్ హైదరాబాద్


ఇన్నోవేషన్ ప్రోగ్రాం జేఎన్టీయూకే


ఇన్నోవేషన్ ప్రోగ్రాం జేఎన్టీయూకే



సిటిఆర్ఐ ఫౌండేషన్ డే



ఏలూరు సెయింట్ థెరీసా స్నాతకోత్సవం


నరసాపురం వై.ఎన్.కాలేజ్ స్నాతకోత్సవం


తాడేపల్లిగూడెం క్యాంపస్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన


కాకినాడ క్యాంపస్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన


తెలుగు భాషా సదస్సు - పెనుగొండ


యోగ వర్క్ షాప్ కానవరం


వేద సొసైటీ ప్రోగ్రాం గైట్ కాలేజ్


ఆక్వా ప్రోగ్రాం కాకినాడ పిఆర్ కాలేజ్

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## వీసీ ఆచార్య కె.పద్మరాజు వార్షిక ప్రగతి నివేదిక

## (13 మే 2023 నుంచి 13 మే 2024 వరకు)



వీసీగా ఆచార్య కె పద్మరాజు బాధ్యతలు

**మే 13 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఐదవ ఉపకులపతిగా ఆచార్య కె.పద్మరాజు బాధ్యతలు స్వీకరించారు. జె.ఎన్.టి.యు.కె., ఈ.సి.ఈ. విభాగంలో ఆచార్యులుగా మరియు డైరెక్టర్ అడ్మిషన్స్ గా పని చేస్తున్న పద్మరాజును నన్నయ విశ్వవిద్యాలయం వీసీగా నియమించారు.నన్నయ విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, అనుబంధ కళాశాలల యాజమాన్యాలు వీసీ ఆచార్య కె.పద్మరాజుకు ఘనంగా స్వాగతం పలికారు. వేదపండితుల పూర్ణకుంభంతో, ఎన్.సి.సి. వారు గాడ్ ఆఫ్ హానర్ తో, విశ్వవిద్యాలయ సిబ్బంది పరివారంతో, కుటుంబ సమేతంగా వీసీ ఛాంబర్ లో ప్రవేశించి బాధ్యతలు స్వీకరించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని వీసీ పద్మరాజు తెలియజేసారు.

### నన్నయలో తొలిసారిగా కాటన్ జయంతి

**మే 15 :** సర్ ఆర్థర్ కాటన్ జయంతి వేడుకలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో తొలిసారిగా నిర్వహించారు. ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా వీసీ ఆచార్య కె.పద్మరాజు కాటన్ ఔనత్యాన్ని తెలియజేసి, అందరూ కాటన్ దొరను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**మే 22 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎఫిలేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యుల, డిగ్రీ %డ% పీ.జీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్స్ సమావేశంలో వీసీ ఆచార్య కె. పద్మరాజు సన్మానించారు. నన్నయ వర్సిటీ అభివృద్ధిలో అందరూ సహకరించాలని కోరారు.

**మే 27 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను నన్నయ వీసీ ఆచార్య కె.పద్మరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రణాళికలు గవర్నర్ గా తెలియజేశారు.

**జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ కడియం నర్సరీస్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో మొక్కలు నాటారు.

**జూన్ 6 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ ప్రోగ్రామ్" ను వారం రోజుల పాటు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా కలిగే దుష్ఫలితాలను వీసీ వివరించారు.

**జూన్ 9 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది.

**జూన్ 13 :** వరదలపై ముందస్తుగా సమాచారం తెలుసుకోవడంతో పాటు ప్రమాదాలపై రెస్క్యూ ఆపరేషన్ కు సంబంధించిన పరిశోధనలో భాగస్వామ్యం అయిన విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా.బోయిడి సూరిబాబు ను వీసీ అభినందించారు. ఈ పరిశోధనకు కేంద్ర ప్రభుత్వం పేటెంట్ హక్కును మంజూరు చేసిందన్నారు.

**జూన్ 16 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం అలూమ్ని అసోసియేషన్ "అనూరా" పూర్వ విద్యార్థుల సంఘం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీసీ ఆచార్య కె.పద్మరాజు ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.

**జూన్ 21 :** తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారు వివిధ యోగాసనాలు అధ్యాపకులు, విద్యార్థుల చేత వేయించి వాటి ప్రాధన్యతను, ఆరోగ్యపరంగా ప్రయోజనాలను తెలియజేసారు.

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఆచార్య ఎస్.టేకి స్మారక ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ గా ఆచార్య ఎన్.ఎం.కె.భట్ట హాజరై వినూత్న ఆలోచనలు, నూతన పోకడలు, సమస్య పరిష్కారాలు, నిర్ణయ ప్రక్రియలు ఇవన్నీ డిజైన్ థింకింగ్ లో భాగమన్నారు.

**జూన్ 23 :** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య ప్లానింగ్ బోర్డు ఆదేశాలతో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో "అంతర్ విశ్వవిద్యాలయాల రీజనల్ గోదావరి క్లస్టర్ క్రీడలు" ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో క్లస్టర్ యూనివర్సిటీల నుండి 250 మంది క్రీడాకారులు హాజరయ్యారు.

**జూన్ 27 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో క్లస్టర్ యూనివర్సిటీస్ సహకారంతో డేటా ఎనలిటిక్స్ పై నేషనల్ వర్క్ షాప్ ను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి రిసోర్స్ పర్సన్స్ హాజరై డేటా ఎనలిటిక్స్ పై అవగాహన కల్పించారు.

**జూలై 1 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ జియోసైన్సెస్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు అండ్ శ్రీ ఎం.వి.జి.సుబ్రహ్మణ్యం మెమోరియల్ లెక్చర్ సిరీస్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు.

**జూలై 3 :** అన్ని శాస్త్రాలకు గణితశాస్త్రం మూలమని, విద్యార్థులు గణితశాస్త్రంపై పట్టు సాధించాలని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ కెలిపారు. మ్యాథ్మెటిక్స్ డిపార్టమెంట్ ఆధ్వర్యంలో "మ్యాథ్మెటికల్ మోడలింగ్ ఇన్ రియల్ లైఫ్ ప్రోబ్లమ్స్" పై ఆయన ఉపన్యసించారు.

**జూలై 4 :** అల్లూరి సీతారామరాజు 126వ జయంతి కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఈసీ హాల్ లో నిర్వహించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**జూలై 6 :** బిఎస్సీ రెండవ సెమిస్టర్ విద్యార్థులకు సంబంధించిన "వేవ్ ఆప్టిక్స్" ఫిజిక్స్ పేపర్ 2 పాఠ్య పుస్తకాన్ని వీసీ పద్మరాజు ఆవిష్కరించారు. గ్రంథ రచయితలలో ఒకరైన యూనివర్సిటీ ఫిజిక్స్ అధ్యాపకురాలు డా.ఎస్.రాజ్యలక్ష్మి ని అభినందించారు.

**జూలై 7 :** యూనివర్సిటీ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కెమిస్ట్రీ, ఫార్మసీ విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ కు విశేష స్పందన వచ్చింది. హెట్రో గ్రూప్స్ హైదరాబాద్, అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన డ్రైవ్ కు 360 మంది విద్యార్థులు హాజరయ్యారు.
నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు హాజరైన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ ను వీసీ పద్మరాజు అభినందించారు.

**జూలై 7 :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నెహ్రూ యువ కేంద్రం కాకినాడ మరియు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వారి సౌజన్యంతో జిల్లా యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**జూలై 10 :** డిపార్టమెంట్ ఆఫ్ ఆక్వాకల్చర్ అండ్ జూవాలజీ ఆధ్వర్యంలో నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే ను నిర్వహించారు. డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు జెట్టి రవి శంకర్ కు పిహెచ్.డి డిగ్రీ ని ప్రదానం చేశారు. డిపార్టమెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ లో దిడ్డి శ్రీనివాసరావు కు పిహెచ్.డి ప్రదానం చేశారు.

**జూలై 11 :** డిపార్టమెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో "లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ సేవిస్ ఫ్రమ్ సడన్ కార్డియాక్ డెత్స్" అనే అంశంపై డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ లింకన్ యూనివర్సిటీ మలేషియా ప్రొఫెసర్ స్వామి కె.వి ఉపన్యసించారు.

**జూలై 17 :** డిపార్టమెంట్ ఆఫ్ ఫిజిక్స్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆర్.సి 11 ఏపి చాప్టర్ కు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

**జూలై 21 :** ఆదికవి నన్నయ యూనివర్సిటికి నాక్ బి ప్లస్ గ్రేడ్ అందిస్తూ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) కార్యలయం నుండి అధికారిక సర్టిఫికెట్టు విశ్వవిద్యాలయానికి అందింది. / యూజీసీ ఆదేశాల ప్రకారం విద్యార్థులంతా అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్(ఎబిసి) ఐడి ని క్రియేట్ చేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించారు.

**జూలై 22 :** ఆదివాసీ ప్రాంతాల్లో వర్చువల్ బోధన సవాళ్లు అనే పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. సదస్సు చైర్మన్ డా.కె.సుబ్బారావు, కన్వీనర్ గ్రంథకర్త ఆర్.ఎస్.వరహాలదొర లను వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు. / యూనివర్సిటీ జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విద్యార్థులు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జీవవైవిధ్యం మరియు పరిరక్షణపై అన్వేషించారు.

**జూలై 27 :** సి.ఎస్.ఐ.ఆర్. ల్యాబ్స్, ఎరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ, రెడ్డిస్ ల్యాబ్స్, ఓ.ఎన్.జి.సి., ఐ.ఐ.టి., ఎన్.ఐ.టి. లు వంటి ప్రముఖ సంస్థలలో ఇంటర్న్ షిప్ లు పూర్తి చేసిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులను వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు.



నన్నయ నందనవనం

**జూలై 28 :** ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నా మొక్క. నా శ్వాస కార్యక్రమంలో భాగంగా నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.ఉమర్ అలీషా, వీసీ పద్మరాజు, అధికారులు, అధ్యాపకులు మొక్కలు నాటారు.

**జూలై 31 :** భావితరాల ఇంజనీర్లు ఉన్నత లక్షణాలు అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తద్వారా సమాజంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని జె.ఎన్.టి.యు.కె. పెట్రోలియం కోర్సు విద్యా సలహాదారు కె.వి.రావు యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థులకు సూచించారు. / యూనివర్సిటీ అధ్యాపకులు బూర్లె వెంకయ్యప్పలస్వామికి డాక్టరేటు, బెస్ట్ రీసెర్చ్ అవార్డును వీసీ పద్మరాజు ప్రదానం చేసారు.

**ఆగస్టు 02 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజెస్ లో తొలిసారిగా నాక్ డబల్ ప్లస్ గ్రేడ్ కాకినాడ ఆదిత్య డిగ్రీ కాలేజ్ కి రావడం అభినందనీయమని వీసీ పద్మరాజు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, డైరెక్టర్ సుగుణ ను అభినందించారు. / భారత జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఈసీ హాల్ లో నిర్వహించారు.

**ఆగస్టు 04 :** నన్నయ యూనివర్సిటీలో స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ ను నిర్వహించేందుకు ఎన్.సి.సి. ఉన్నతాధికారులు వీసీ పద్మరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి అనుమతి కోరారు. / భీమవరం బి.వి.రాజు కళాశాల ఎం.సి.ఏ విభాగాధిపతి వి.భాస్కరమూర్తికి పిహెచ్.డి ప్రదానం చేసి అభినందించారు.

**ఆగస్టు 07 :** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్ కిక్ బాక్సింగ్ పోటీలలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న నన్నయ యూనివర్సిటీ విద్యార్థి కె.జ్యోతికుమారి ని వీసీ అభినందించారు. / ఎం.పి.ఈడీ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలని వీసీ పద్మరాజు పిలుపునిచ్చారు.

**ఆగస్టు 09 :** ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ పిఠాపురం వారి సహకారంతో డాక్టర్ వినయ్ సుంకర హెల్త్ సెంటర్ లో ఉచిత హెూమియోపతి వైద్య కేంద్రాన్ని వీసీ పద్మరాజు ప్రారంభించారు.

**ఆగస్టు 11 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో వీసీ పద్మరాజు అధ్యక్షతన ప్రెస్ మీట్ ను నిర్వహించారు. సహస్రాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఆగస్టు 12 :** విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు./ ఆంధ్రప్రదేశ్ ఆడియోలజీస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పేతాలజీస్ట్ అసోసియేషన్ కాన్ఫెరెన్స్ 2023 ను యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. / ఈశా గ్రామోత్సవం పోటీలను ప్రారంభించారు. / ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మేరి మాటి మేర దేశ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు.

**ఆగస్టు 15 :** 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి గాడ్ ఆఫ్ హానర్ ను స్వీకరించారు. ఎన్.సి.సి మార్చ్, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


సహస్రాబ్ది ఉత్సవాలు



## వైభవంగా నన్నయ సహస్రాబ్ది ఉత్సవాలు

**ఆగస్టు 16 :** నన్నయ మహాభారత రచన, రాజరాజనరేంద్ర పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాలు విశ్వవిద్యాలయంలో రెండు రోజులు ఘనంగా నిర్వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. తెలుగు సాహిత్యవేత్తలు, ప్రముఖుల ఉపన్యాసాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీ రాజరాజనరేంద్రుని నన్దమపూణ్డి శాసనమును యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ గోడకు అమర్చి ఆవిష్కరించారు.

**ఆగస్టు 18 :** నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా ఏయూ హ్యూమన్ జెనిటిక్స్ విభాగాధిపతి ఆచార్య జి.సుధాకర్ నియమితులయ్యారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు ఉత్తర్వుల అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గోదావరి జిల్లా వాసియైన తనకు నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా సేవలందించే అవకాశం దక్కడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆచార్య టి.అశోక్ సేవలను అభినందించారు. / యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, బిట్ క్లబ్ ఆధ్వర్యంలో అప్ స్కిల్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు.

**ఆగస్టు 22 :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయంలోని నన్నయ భారతి, నన్నయ అధ్యయన కేంద్రంలో నన్నయ చిత్రపటావిష్కరణ, గ్రంథావిష్కరణ మరియు జానపద దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.

**ఆగస్టు 29 :** స్వరీయ గిడుగు వేంకట రామమూర్తి పంతులు 160వ జయంతి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో హంస పురస్కారాలు 2023 కార్యక్రమాలను ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహించారు. తెలుగుశాఖ అధ్యాపకులు డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్ హంస పురస్కారం అవార్డును అందుకున్నారు. / జాతీయ క్రీడా దినోత్సవాన్ని యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించారు.

**ఆగస్టు 31 :** ఎస్సెన్షియల్స్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ మ్యాథమెటికల్, ఫిజిక్స్ అండ్ కెమికల్ సైన్సెస్ డిగ్రీ బిఎస్సీ మొదటి సంవత్సరం పాఠ్యపుస్తకాన్ని వీసీ పద్మరాజు ఆవిష్కరించారు. గ్రంథకర్త యూనివర్సిటీ ఇంజనీరింగ్ అధ్యాపకులు డా.జి.వెంకటరావు మరియు వారి బృందాన్ని అభినందించారు. / తెలుగు భాషా పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి పురస్కారం అందుకున్న డా.తరపట్ల సత్యనారాయణ ను వీసీ అభినందించారు. / ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్ ఎ.వి.రమణారెడ్డి వీసీ పద్మరాజు ను కలిసారు.

**సెప్టెంబర్ 2 :** నన్నయ విశ్వవిద్యాలయానికి నూతన ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా నియమితులైన ఈసీ మెంబర్స్ కు వీసీ పద్మరాజు శుభాకాంక్షలు తెలియజేశారు./ నన్నయ యూనివర్సిటీకి 125 అధ్యాపక పోస్టులు మంజూరు అయ్యాయని వీసీ పద్మరాజు తెలిపారు.

**సెప్టెంబర్ 5 :** యూనివర్సిటీ సెమినార్ హాల్ లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

**సెప్టెంబర్ 13 :** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ లోని ఆదివాసీయుల పాత్ర అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, న్యూఢిల్లీ మేజర్ ప్రాజెక్టుకు విశ్వవిద్యాలయ విద్యా కళాశాల అధ్యాపకులు ఎంపికయ్యారని వీసీ అభినందనలు తెలియజేశారు. / వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్. ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ సెలక్షన్స్ కు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని 250 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు దీనికి హాజరయ్యారు.


అద్విక - ఇంజనీర్స్ డే

## అంబరానంటిన అద్విక టెక్ ఫెస్ట్

**సెప్టెంబర్ 14 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో అద్విక 23 యూనివర్సిటీ టెక్నికల్ ఫెస్టివల్ ప్రోగ్రామ్ ను రెండు రోజులు ఘనంగా నిర్వహించారు. 1200 మంది విద్యార్థులు ఈ ఫెస్టివల్ లో హుషారుగా పాల్గొన్నారు. టెక్నికల్ ఈవెంట్స్ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్లాష్ మాబ్ డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.


జిల్లాస్థాయి యువజనోత్సవాలు

**సెప్టెంబర్ 16 :** యూనివర్సిటీ అధ్యాపకురాలు కడలి శ్రీ రాజరాజేశ్వరి దేవి దూరదర్శన్ నిర్వహించిన కూచిపూడి బి గ్రేడ్ కు ఎంపికయ్యారు. వీసీ పద్మరాజు ఆమెను అభినందించారు. / తూర్పుగోదావరి జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

**సెప్టెంబర్ 22 :** బిఈడి కాలేజెస్ కరస్పాండెంట్స్ అండ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఈసీ మెంబర్ గా నియమితులైన గంధం నారాయణరావు ను సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగిగా 35 సంవత్సరాలు నారాయణరావు విశేష సేవలందించారని తెలిపారు.

**సెప్టెంబర్ 23 :** నన్నయ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సును వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. కోర్సు యొక్క ప్రాధాన్యతను తెలియజేసారు. 9 మిలియన్ల ఉద్యోగాలను ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో సృష్టిస్తుందని అన్నారు.

**సెప్టెంబర్ 27 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో కొండ్రు మౌనిక పరిశోధన పూర్తి చేసారు. వీసీ ఆచార్య పద్మరాజు మౌనిక కు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసి అభినందించారు.

**సెప్టెంబర్ 29 :** నన్నయ యూనివర్సిటీ పి.ఆర్.వో పువ్వల ఆనంద్ కు నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా పురస్కారం లభించింది. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆనంద్ ను వీసీ పద్మరాజు అభినందించారు.

**సెప్టెంబర్ 30 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎఫ్లియటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈసీ మెంబర్స్ ను సన్మానించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని వీసీ సూచించారు. అనుబంధ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు దీనిలో పాల్గొని ఈసీ మెంబర్స్ ను సన్మానించారు.

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో బీటెక్ సెకండియర్ మెకానికల్ విద్యార్థి టి.వి.సాయిశ్రవణ్ ఆంధ్రప్రదేశ్ అండర్ 19 క్రికెట్ మెన్ స్టేట్ టీమ్ కు ఎంపికయ్యారు. వీసీ పద్మరాజు క్రిడాకారుడు సాయి శ్రవణ్ ను అభినందించారు.





శ్రమదాన్ ఫర్ స్వచ్ఛత

**అక్టోబర్ 1 :** ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రమదాన్ ఫర్ స్వచ్ఛత ప్రోగ్రామ్ లో భాగంగా వీసీ పద్మరాజు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు , అధ్యాపకులు చిపుర్లతో తుడిచి ప్రాంగణాన్ని పరిశుభ్రపరిచారు.

**అక్టోబర్ 2 :** ఉప్పు సత్యాగ్రహంతో గాంధీజీ దేశ వ్యాప్తంగా చైతన్యాన్ని నింపారని అహింసతో స్వాతంత్ర్యాన్ని సాధించారని వీసీ పద్మరాజు గాంధీజీ కి నివాళులర్పించారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు.


ఫిష్ వెల్ఫేర్ ఎంఓయూ రివ్యూ

**అక్టోబర్ 3 :** నన్నయ యూనివర్సిటీ మరియు ఫిష్ వెల్ఫేర్ ఇనీషియేటివ్ మధ్య జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా చేపట్టిన పరిశోధనలో పురోగతి పై రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ డీన్ డా.కె.రమణేశ్వరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.



స్వచ్ఛత ఫ్రీడమ్ వాక్

**అక్టోబర్ 4 :** హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలో జరిగిన నేషనల్ అడ్వెంచర్ క్యాంప్ లో ప్రతిభ కనపరచిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను వీసీ పద్మరాజు అభినందించారు.

ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో స్వచ్ఛత ఫ్రీడమ్ వాక్ ఫర్ 3 కిలోమీటర్స్ ప్రోగ్రమ్ ను నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీసీ పద్మరాజు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**అక్టోబర్ 5 :** తిరుపతిలోని సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ కూచిపూడి డిప్లమా విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారని వీసీ పద్మరాజు విద్యార్థులను, డాన్స్ టీచర్ డా.కె.రాజరాజేశ్వరి దేవి ని అభినందించారు.

**అక్టోబర్ 6 :** డా.కె.వి.స్వామి ఎక్స్టర్నల్ గైడ్ గా ఫిజిక్స్ లో కె.సౌజన్య పిహెచ్.డి. పూర్తిచేసారని వీసీ అభినందించి, పిహెచ్.డి పట్టాను ప్రదానం చేసారు.

**అక్టోబర్ 10 :** 2024 జనవరి 5,6,7 తేదీలలో గైట్ కళాశాలలో జరుగుతున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలకు సహకరించాలని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ కోరారు. విశ్వవిద్యాలయ ఉపకులపతిగా తెలుగు మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఆదికవి నన్నయ యూనివర్సిటీ తైవాన్ దేశానికి చెందిన నేషనల్ ఫార్మోసా యూనివర్సిటీతో ఎంవోయూ జరిగింది.

**అక్టోబర్ 11 :** యూనివర్సిటీ రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ లాబొరేటరీని స్థాపించి అధ్యాపకులకు విద్యార్థులకు శిక్షణ అందించే విధంగా న్యూయోమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఆన్లైన్ సమావేశంలో వీసీ చర్చించారు.

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఇంజనీరింగ్ లో ప్రవేశం పొందిన విద్యార్థులకు దీక్షారంభ్ పేరుతో ఇండక్షన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు.

**అక్టోబర్ 12 :** విద్యార్థులకు ఉన్నత విద్యలో శ్రేష్ఠతను మరియు నాణ్యతను అందించడానికి విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ తగిన వనరులను అందిస్తున్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మూడు ఐ.ఎస్.ఓ. సర్టిఫికేట్స్ లభించాయని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఐ.ఎస్.ఓ. ఎగ్జిట్ సమావేశాన్ని ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్ సమన్వయం చేసారు. ఈ కార్యక్రమంలో హిమ్(%న్వీ%) ఇంటర్నేషనల్ సర్టిఫికెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధిపతి ఆలపాటి శివయ్య వీసీ ఆచార్య కె.పద్మరాజు కు మూడు ఐ.ఎస్.ఓ సర్టిఫికెషన్స్ అందించారు.

**అక్టోబర్ 13 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ కు "శ్రీ గుంటూరు తణుకులు %ం% శ్రీమతి అచ్చెమ్మా మెమోరియల్ (శ్యామ్ ఇన్స్టిట్యూట్, కాకినాడ) ఎండోమెంట్ ప్రైజ్ ను శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి.తణుకులు అందజేశారు. యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు ను కలిసిన శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి.తణుకులు లక్ష రూపాయల ఎండోమెంట్ ప్రైజ్ చెక్కును అందజేసారు.

**అక్టోబర్ 15 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతిగా డా.డి.కళ్యాణి, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ గా ఆచార్య పి.రామకృష్ణ లను నియమిస్తూ వీసీ ఆచార్య కె.పద్మరాజు ఉత్తర్వులు జారీచేశారు.

విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు వీసీ ఆచార్య కె పద్మరాజు హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో నన్నయ వర్సిటీ ఎంవోయు**

**అక్టోబర్ 16 :** ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయు) కుదుర్చుకుంది. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఎంవోయు మరియు వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి, నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అండ్ అసెస్మెంట్ యూనిట్ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల అరోహి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సభాధ్యక్షులు ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశ అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల అరోహి లు ఎంవోయు పత్రాలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు.

**అక్టోబర్ 16 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంలో రూ. 28.3 కోట్లు తో నూతనంగా సైన్స్ కాలేజ్, ఎగ్జామినేషన్ భవనాల నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం లభించిందని ఈసీ చైర్మన్, వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈసీ చైర్మన్ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎక్స్ ఎఫిసియెంట్ మెంబర్ యాప్షీ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, ఈసీ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

**సి.ఎస్.ఐ.ఆర్ - సి.ఎఫ్.టి.ఆర్.ఐ. తో నన్నయ వర్సిటీ ఎంవోయూ**

**అక్టోబర్ 28 :** కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్) సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సి.ఎస్.ఐ.ఆర్.) మైసూరు వారితో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అవగాహన ఒప్పందం కుదిరింది. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఎంవోయు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు, డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య తోలేటి జానకిరామ్, సి.ఎస్.ఐ.ఆర్ – సి.ఎఫ్.టి.ఆర్.ఐ. డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ ఆచార్య పి.రామకృష్ణ, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, డీన్ ఫ్యాకల్టీ సైన్సెస్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విభాగాధిపతి డా.డి.కళ్యాణి లు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశ అనంతరం అవగాహన ఒప్పందాలపై సి.ఎస్.ఐ.ఆర్ – సి.ఎఫ్.టి.ఆర్.ఐ. డైరెక్టర్ డా. శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ లు సంతకాలు చేసి వీసీ ఆచార్య కె.పద్మరాజు సమక్షంలో ఎంవోయు పత్రాలు మార్చుకున్నారు.

**అక్టోబర్ 30 :** వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్. ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి ఐదుగురు విద్యార్థినిలు ఎంపికయ్యారని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలోని ప్రీ రిపబ్లిక్ డే పెరెడ్ క్యాంప్ కు ఎంపికైన విద్యార్థులను వీసీ అభినందించారు.

**అక్టోబర్ 31 :** యూనివర్సిటీ ఈసీ హాల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ 1,2 యూనిట్స్ ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ ప్రోగ్రామ్ ను, ఫిట్ ఇండియా స్వచ్ఛత ఫ్రీడమ్ రన్ ను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆవరణలో నిర్వహించారు.

**నవంబర్ 2 :** యూనివర్సిటీలో డిసెంబర్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 – 24 నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ బోర్డ్ సమావేశానికి స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ వీసీ ఆచార్య కె.పద్మరాజు, ట్రెజరర్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సెక్రటరీ డా. బి.రామ్ గోపాల్, ప్రిన్సిపాల్స్, ఎక్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ హాజరై 2022-23 స్పోర్ట్స్ బోర్డ్ వార్షిక నివేదికను, 2023-24 స్పోర్ట్స్ ప్రతిపాదన అంశాలను ఆమోదించి అజెండా అంశాలపై చర్చించారు.

**నవంబర్ 3 :** యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ సెలక్షన్స్ ను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. యూనివర్సిటీ క్రీడా మైదానంలో జరిగిన క్యాంపు సెలక్షన్స్ కు విశ్వవిద్యాలయం తో పాటు అనుబంధ కళాశాలల ఎన్.ఎస్.ఎస్ విభాగాల నుంచి 280 మంది వాలటీర్లు హాజరయ్యారు. వీరికి రన్నింగ్, పుషప్స్, పులప్స్, వేగంగా మెట్లు ఎక్కి దిగడం వంటి ఫిజికల్ ఫిట్నెస్ పోటీలను యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం వారు నిర్వహించారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా వంద తెలుగు సంఘాల ఆధ్వర్యంలో చిగురుమళ్ళ శ్రీనివాస్ సారధ్యంలో ప్రపంచంలోని వంద దేశాల్లో "శాంతి సద్భావన యాత్ర " నవంబర్ తొమ్మిదో తేదిన బోట్స్ వానా, ఆఫ్రికా లో ప్రారంభమవుతుందని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు.

**నవంబర్ 7 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సి.ఎస్.ఈ సెకండియర్ విద్యార్థి తంగెళ్ళ షణ్ముఖ శ్రీవంశీ నేషనల్ గేమ్స్ సెపక్ తక్రా లో కాంస్య పతకాన్ని సాధించారని వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు.

**నవంబర్ 9 :** యూనివర్సిటీలో డిసెంబర్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 – 24 విజయవంతంగా నిర్వహించాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ వీసీ ఆచార్య కె.పద్మరాజు, ట్రెజరర్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సెక్రటరీ డా. బి.రామ్ గోపాల్, స్పోర్ట్స్ బోర్డ్ మెంబర్, ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి భాస్కర్ రామ్, స్పృహ అలోమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర నాగేంద్ర కిషోర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు హాజరయ్యారు.

**నవంబర్ 21 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న తాతపూడి అశోక్ కు నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు పిహెచ్.డి ప్రదానం చేసి అభినందించారు.

**నవంబర్ 22 :** ఏపీ ఇఎపి సెట్ బైపీసీ విభాగము వెబ్ ఆప్షన్స్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ బి ఫార్మసీ కోర్సు అందుబాటులో ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యూనివర్సిటీ క్యాంపస్ లోని బి ఫార్మసీ కోర్సులో ప్రవేశం పొందవచ్చునని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు.

**జి.ఎస్.ఎల్ తో నన్నయ ఎంవోయూ**

**నవంబర్ 23 :** జి.ఎస్.ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యూనివర్సిటీలో జరిగిన ఎంవోయూ కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు సమక్షంలో జి.ఎస్.ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ గన్ని భాస్కరరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ సహకారంతో జి.ఎస్.ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఆసక్తిగల విద్యార్థులకు, సిబ్బందికి యోగా డిప్లమా, యోగా పీజీ డిప్లమా కోర్సులను అందిస్తున్నామన్నారు. అలాగే జి.ఎస్.ఎల్ సహకారంతో విశ్వవిద్యాలయ విద్యార్థులకు, సిబ్బందికి ఫార్మసీ మినహా వర్తించే అన్ని ఛార్జీలపై 25 శాతం తగ్గింపు ఇస్తారని, ఉచిత అంబులెన్స్ సర్వీసుల ను అందిస్తారని చెప్పారు.


ఉమెన్ హెల్త్ అండ్ హైజీన్

**నవంబర్ 24 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్ ఎంపవర్మెంట్ డెవలప్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఉమెన్ హెల్త్ అండ్ హైజీన్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, రాజమహేంద్రవరం మెడికల్ ఆఫీసర్ డా.ఎన్.సి.హేమ నళిని హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆదికవి నన్నయ యూనివర్సిటీని సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు సందర్శించారు. నన్నయ యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ కె.పద్మరాజు తన గురువు ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు కు స్వాగతం పలికారు. వీసీ కార్యలయంలో జి.ఎస్.ఎన్.రాజు ను వీసీ పద్మరాజు శాలువాతో సన్మానించి గౌరవించారు.

**నవంబర్ 25 :** అధ్యాపకులంతా నిత్య విద్యార్థులుగా అప్ గ్రేడ్ అవ్వలని, నూతన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ విద్యారు?లకు అందించాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ ఓరియెంటేషన్ ప్రోగ్రాం శనివారంతో ముగిసింది.

29,30 తేదీలలో ఎస్.సి.ఆర్.ఎ (సొసైటి ఫర్ కమ్యూనిటి రిసెర్చ్ ఇన్ ఎక్షన్) -యు.ఎస్.ఎ ఆధ్వర్యంలో సృహా సైకాలజీ అలూమ్నీ అసోసియేషన్, రోటరీ డిస్ట్రిక్ట్ 3020 మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ, జి.ఎస్.ఎల్ సంయుక్త సహకారంతో అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్నారని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు.

**నవంబర్ 26 :** డా.బి.ఆర్ అంబేద్కర్ కేంద్ర గ్రంధాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం డా.బి.ఆర్. అంబేద్కర్ కేంద్ర గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ ప్రతి యెద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమలో భారత రాజ్యాంగ యొక్క పీఠికను విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు విద్యార్థులచే చదివింప చేసారు.

**నవంబర్ 28 :** యూనివర్సిటీలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగంతో పాటు అనుబంధ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగాల నుండి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ హాజరయ్యారు.


సైకాలజీ సెమినార్

**నవంబర్ 29 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సొసైటీ ఫర్ కమ్యూనిటీ రీసెర్చ్ అండ్ యాక్షన్ మరియు విశ్వవిద్యాలయ స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్, సైకాలజీ విభాగం, రాజమండ్రి రోటరీ, జిఎస్ఎల్ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నన్నయ విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విజయనిర్మల అధ్యక్షతన ప్రారంభమైంది. ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె పద్మరాజు హాజరై మాట్లాడుతూ నిత్యజీవితంలో సైకాలజీ చాలా కీలకమైన అంశమని దానిని అందరూ అధ్యయనం చేస్తూ మానసిక ప్రశాంతత వైపుకు వెళ్లాలని అన్నారు. ఆత్మీయ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.


ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకింగ్స్ వర్క్ షాప్

**డిసెంబర్ 1 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, నాణ్యత హామీ విభాగం,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి సంయుక్త నిర్వహణలో నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ 2024 పేరిట ఒకరోజు కార్యశాల విశ్వవిద్యాలయ సెమినార్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపపతి ఆచార్య కె.పద్మరాజు విశిష్ట అతిథిగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్, నాణ్యత హామీ విభాగం డైరెక్టర్ ఆచార్య కె. రామ్మోహనరావు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ప్రత్యేక నాణ్యత హామీ విభాగం ఎకడమిక్ ఆఫీసర్ జి.శ్రీరంగం మాథ్యూ రిసోర్స్ పర్సన్ గా లయోలా కాలేజ్ చెన్నై డా.ఆర్. రవీంద్రన్ పాల్గొన్నారు

**డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ భీంరావు అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా వీసీ ఆచార్య కె.పద్మరాజు నివాళులర్పించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ డా.బి.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ఎదురుగా అంబేద్కర్ విగ్రహానికి వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార ఆచార్య జి.సుధాకర్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు.


వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్

**వైభవంగా ప్రారభమైన జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు**

**డిసెంబర్ 9 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా నన్నయ వీసీ ఆచార్య కె.పద్మరాజు, ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా, విశిష్టాతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మరియు తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎం.ఎల్.ఎ. జక్కంపూడి రాజా ఇంద్రవందిత్ హాజరైయ్యారు. అతిథులకు గార్డ్ ఆఫ్ హానర్ తో ఘనంగా స్వాగతం పలికారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వెయిట్ లిఫ్టర్స్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. సభాధ్యక్షులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె. పద్మరాజు సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ కార్యక్రమానికి స్వాగతం పలికారు. 11 రాష్ట్రాలలోని 90 విశ్వవిద్యాలయాల నుండి 800 మంది పాల్గొంటున్నారని వీసీ తెలియజేశారు. అతిథులు క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.



వెయిట్ లిఫ్టింగ్ టీం ఛాంపియన్షిప్

**డిసెంబర్ 10 :** యూనివర్సిటీలో జరుగుతున్న సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2023-24 ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు ఆయా కేటగిరీలలో బరువులను ఎత్తారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ క్రీడాకారులకు వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, క్రీడా ప్రముఖులు పతకాలు ప్రదానం చేసారు.

**డిసెంబర్ 11 :** నన్నయ యూనివర్సిటీలో జరుగుతున్న సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు సోమవారం మూడో రోజుకు చేరుకున్నాయి. మెన్ విభాగంలో 73,81,89 కేజీల కేటగిరిలలో మరియు ఉమెన్ విభాగంలో 64,71,76,81,87 కేజీల కేటగిరిలలో పోటీలు నిర్వహించారు.

వికసిత్ భారత్ ఏ 2047 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.శ్రీరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు మరియు ఎన్.ఎస్.ఎస్ విభాగ వాలంటీర్లు హాజరైయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆన్లైన్ ప్రసంగాన్ని సమావేశంలో ప్రదర్శింప చేసారు.

నన్నయలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతం
మెన్ బెస్ట్ లిఫ్టర్ ఆకాష్ శ్రీనివాస్ గౌడ్ నాందేడ్ యూనివర్సిటీ
ఉమెన్ బెస్ట్ లిఫ్టర్ బి.రాజేశ్వరి, ఆదికవి నన్నయ యూనివర్సిటీ
మెన్ టీమ్ ఛాంపియన్షిప్ విన్నర్స్ తిరువళ్ళూరు యూనివర్సిటీ
ఉమెన్ టీమ్ ఛాంపియన్షిప్ విన్నర్స్ మంగళూర్ యూనివర్సిటీ
విజేతలకు ట్రోఫీలను అందించిన వీసీ పద్మరాజు

**డిసెంబర్ 12 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు జరిగిన సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. మంగళవారం ఉదయం మెన్ 96,102, 109, 109ం కేజీల కేటగిరిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మెన్ విభాగం నుండి 96 కేజీ కేటగిరిలో జైన్ యూనివర్సిటీ అలోక్ యాదవ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎ.కోమల్ కార్తిక్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎం.అశోక్ లు మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచి బంగారు, వెండి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. 102 కేజీ కేటగిరిలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ జె.మధుబాబు, కర్నాటక్ యూనివర్సిటీ ఎన్.నింగనగౌడ్, తిరువళ్ళూరు యూనివర్సిటీ ఎం.రాకేష్ లు మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 109 మంగళూరు యూనివర్సిటీ ప్రత్యూష్, రాజస్థాన్ యూనివర్సిటీ దేవేంద్రసింగ్, కవియిత్రి బహినాబాయి చౌదరి యూనివర్సిటీ భోయ్ విష్ణు కైలాస్ లు తొలి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 109 ం కేజీ కేటగిరిలో జై నారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ వినోద్ లకాని, జైన్ యూనివర్సిటీ కుశాల్ గౌడ్, పాండిచ్చేరి యూనివర్సిటీ జి.యోగేష్ లు మొదటి మూడు స్థానాలలో నిలిచి బంగారు వెండి కాంస్య పతకాలను సాధించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై ఆదికవి నన్నయ యూనివర్సిటీ లో నాలుగు రోజుల పాటు జరిగిన సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ పోటీలు జయప్రదమయ్యాయని అన్నారు.



సిటిఆర్ఐ వర్క్ షాప్

**డిసెంబర్ 14 :** ఐ.సి.ఎ.ఆర్ - కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ, ఇండియన్ సొసైటీ ఆఫ్ టొబాకో సైన్స్ (ఐ.ఎస్.టి.ఎస్) సహకారంతో "పొగాకు మరియు వాణిజ్య వ్యవసాయం కోసం సంసిద్ధత వైపు సరిహద్దులు" అనే అంశంపై డిసెంబర్ 14-16 తేదీలలో అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఈ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. 'జయ జయ కృషి పరిషత్ భారత్ కి%ొ% అనే ప్రార్ధన గీతంతో ప్రారంభం కాగా ఆహ్వానితులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సి టి ఆర్ ఐ డైరెక్టర్ మరియు ఇండియన్ సొసైటీ ఆఫ్ టొబాకో సైన్స్ ప్రెసిడెంట్, డాక్టర్ ఎం. శేషు మాధవ్ స్వాగత ఉపన్యాసం చేసి అంతర్జాతీయ సదస్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.



ట్రాక్టర్ బహూకరించిన క్యాంపస్ యూనియన్ బ్యాంక్

**డిసెంబర్ 21 :** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బోటనీ విభాగం మరియు ఆక్వాకల్చర్ పరిశోధన అభివృద్ధి కొరకు యూనివర్సిటీ క్యాంపస్ లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ట్రాక్టర్ ను బహుకరించారు. యూనివర్సిటీ క్యాంపస్ లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా వీసీ ఆచార్య కె.పద్మరాజు ట్రాక్టర్ ను ప్రారంభించి డ్రైవింగ్ చేసారు.

**డిసెంబర్ 22 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పీజీ డిప్లొమా కోర్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు.

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని మరియు జాతీయ స్థాయి ఆన్లైన్ క్విజ్ ను నిర్వహించారు. గణితశాస్త్ర అభిలాషకులకు క్విజ్ పోటీ నిర్వహిస్తున్న ప్రోగ్రామ్ కన్వీనర్ డా.టి.హైమావతి ని వీసీ అభినందించారు. జాతీయ స్థాయి ఆన్లైన్ క్విజ్ పోటీలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 876 మంది అభ్యర్థులు హాజరై తమ ప్రతిభను కనపరిచారు.

**డిసెంబర్ 30 :** "ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిలెట్స్ - 2023" సందర్భంగా గోదావరి రిజినల్ క్లస్టర్ గ్రూప్ ఆధ్వర్యంలో డా.వై.ఎస్.హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతో నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు నిర్వహించిన " మిల్లెట్స్ ఫర్ హెల్త్ అండ్ ఎంట్రప్రెన్యూర్ షిప్" వర్క్ షాప్ కు విశేష స్పందన వచ్చింది. నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు, డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ డా.తోలేటి జానకిరామ్, జె.ఎన్.టి.యు.కె. వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు, నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.బి.శ్రీనివాసులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.పి.విజయనిర్మల హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వర్క్ షాప్ ను ప్రారంభించారు.

**డిసెంబర్ 31 :** వీసీ ఆచార్య కె.పద్మరాజు సూరవరపు జయసాయి రజిత కు డాక్టరేట్ ప్రధానం చేసి అభినందించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ లో చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రత్న మాణిక్యం పర్యవేక్షణలో జయసాయి రజిత "ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల్లోని ఉపాధి ఎంపిక పరిశ్రమలపై వాతావరణ మార్పు అనుకూలత ప్రభావం" అనే అంశంపై పరిశోధన చేసారు.


నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**జనవరి 1 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మరియు విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు హాజరై నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ డైరీ, క్యాలెండర్ ను వీసీ ఆవిష్కరించారు.



**జనవరి 3 :** హైదరాబాద్ లోని ప్రముఖ ఫార్మాసూటికల్ సంస్థ జి.వి.కె. బయోసైన్సెస్ ఆర్గన్ లైఫ్ సైన్స్ వారిచే ఆదికవి నన్నయ యూనివర్సిటీలో 3,4 తేదీల్లో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు.

**జనవరి 9 :** మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ లోని అటల్ బిహారీ వాజపేయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ ఎలైడ్ స్పోర్ట్స్ సెంటర్ పోంగ్ డ్యాంమ్ వద్ద నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ క్యాంప్ ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేశారని వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు.

**జనవరి 11 :** యూనివర్సిటీలో సెపక్ తక్రా మెన్ యూనివర్సిటీ టీమ్ సెలకన్స్ ను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. గురువారం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జరిగిన సెపక్ తక్రా వీసీ ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

**జనవరి 12 :** తనదైన భావజాలంతో స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిగా నిలిచారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె పద్మారావు అన్నారు. యూనివర్సిటీ ఈసీ హాల్లో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాల్లో వీసీ హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**జనవరి 19 :** నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు గ్రూప్- పోటీ పరీక్షలకు శిక్షణ అందించేందుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు 21స్ట్ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ మధ్య అవగాహన ఒప్పందం పునరుద్ధరించామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎంవోయూ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**జనవరి 20 :** ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ 9వ ఇంటర్ డివిజన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాగణంలో ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ 9వ ఇంటర్ డివిజన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు.

**జనవరి 24 :** "ఆంధ్రప్రదేశ్ లో సోషల్ ఇంజనీరింగ్ యాక్సెస్ అండ్ ఇన్క్లూజన్" %ఢ% "ఆంధ్రప్రదేశ్ లో యువ సాధికారత మరియు ఉపాధి" అనే అంశంపై ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన వర్క్ షాప్ కు విశేష స్పందన వచ్చింది. విశ్వవిద్యాలయ ప్రాంగణాల అధ్యాపకులతో పాటు అనుబంధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ జ్యోతిప్రజ్వలన చేసి వర్క్ షాప్ ను ప్రారంభించారు.

**జనవరి 25 :** తెలుగుశాఖలో డా. నందమూరి లక్ష్మీపార్వతి డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) డిగ్రీ ని పూర్తి చేసి వీసీ ఆచార్య కె.పద్మరాజు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్ పర్సన్ డా. నందమూరి లక్ష్మీపార్వతికి తెలుగు లో డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు. "ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రజా నేతల జీవిత చరిత్రలు సమగ్ర పరిశీలన" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసారని అన్నారు.

**జనవరి 26 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య కె. పద్మరాజు హాజరై డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీసీ పద్మరాజు జాతీయ జెండాను ఎగురవేసి ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., స్పోర్ట్స్ మరియు విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. యూనివర్సిటీ ఎస్టేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ బొమ్మన సత్యనారాయణ ను విశ్వవిద్యాలయ అధికారులు సన్మానించి జ్ఞాపికను అందజేసారు.











స్నాతకోత్సవ సంబరాలు

**ఘనంగా నన్నయ వర్సిటీ స్నాతకోత్సవం**

యూనివర్సిటీ ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా సర్టిఫికేట్స్ ప్రదానం
సుధా మూర్తికి యూనివర్సిటీ డి- లిట్ అత్యున్నత పట్టా అందజేత

**జనవరి 31** : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మీరు పొందిన జ్ఞానం, మీరు ప్రపంచ పౌరులుగా మారడానికి సహాయం చేస్తుందని అదే సమయంలో మీ మూలాలను మరువరాదని, మీ ప్రాంతం అభివృద్ధికి స్థిరమైన నిర్ణయాలతో ముందడుగు వేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఛాన్సిలర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపు నిచ్చారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 13,14,15 వ స్నాతకోత్సవం సందర్భంగా గౌరవ డాక్టరేట్ గ్రహీత శ్రీమతి సుధా మూర్తి, గోల్డ్ మెడల్ సాధించిన, పిహెచ్ డీ పూర్తి చేసిన విద్యార్థులకు గోల్డమెడల్ పిహెచ్.డీ డిగ్రీ పట్టాలను గవర్నర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. పద్మరాజు, రిజిస్ట్రార్ జి. సుధాకర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ సెనేట్, అధ్యాపకులు, బోధన బోధనేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ కళాశాలలు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రముఖులు అవార్డు గ్రహీతలు మరియు అతిథులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పీఎం ఉషా 20 కోట్లు మంజూరు

**ఫిబ్రవరి 2 :** ఛండీఘడ్ యూనివర్సిటీ లో జరిగిన ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో ఈ. కోటేశ్వరరావు మూడవ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారని వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు.

**ఫిబ్రవరి 5 :** సంస్కృతి ,సంప్రదాయాలు ,సంస్కారాలు గిరిజన వారసత్వ సంపదని,వాటిని వారి నుంచి నేర్చుకోవాలని ,ఆరోగ్య జీవనం ఆదివాసీల సొంతమని నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సుధాకర్ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) జాతీయ కమీటీ ఆధ్వర్యంలో టీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లి భాస్కర్ అధ్యక్షతన గిరిజన సాంస్కృతిక మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరిగిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

**ఫిబ్రవరి 8 :** కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల వారి సౌజన్యంతో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర విభాగం సువాస పుర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం మరియు బయో కల్చర్ తయారీపై రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు.
యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రో ఎడ్యుకేషన్ బి.సి.డి.ఈ అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణ కళాశాలలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుండి బి.సి.డి.ఈ ప్రతినిధులు హాజరైయ్యారు

**నన్నయ వర్సిటీకి రూ.20 కోట్లు పీఎం-ఉషా నిధులు**

**నన్నయ చరిత్రలో తొలిసారిగా ఉషా నిధులు**

**వీసీ పద్మారాజు అభినందించిన ఎంపీ భరత్**

ఆదికవి నన్నయ యూనివర్శిటీకి మౌళిక సదుపాయాలను పటిష్టం చేయడంలో భాగంగా 'ప్రధాన మంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (%ూవీ-ఖూనాూ%)' పథకంలో రూ. 20 కోట్లు మంజూరు చేసినట్లు వీసీ ఆచార్య కె పద్మరాజు తెలియజేశారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో పీఎం ఉషా బడ్జెట్ ప్రకటన ప్రారంభోత్సవాన్ని ఆన్లైన్ లో వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే నన్నయ యూనివర్సిటీకి మంజూరైన రూ.20 కోట్లు కు సంబంధించిన వివరాలను వీసీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా యూనివర్సిటీలు పీఎం ఉషా నిధులకు ప్రయత్నించగా ఆదికవి నన్నయ యూనివర్సిటీకి ప్రధాన మంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (%ూవీ-ఖూనాూ%)' పథకంలో 20 కోట్లు మంజూరు కావడం హర్షనీయమని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ చరిత్రలో తొలిసారిగా పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు ఉపయోగపడే విధంగా పీఎం ఉషా పథకంలో నుండి రూ.20 కోట్లు నన్నయ విశ్వవిద్యాలయానికి మంజూరు అయ్యాయని ఆనందాన్ని వ్యక్తం చేసారు. రూ.10 కోట్లతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ లెర్నింగ్ అండ్ రీసెర్చ్ కొరకు మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. మిగిలిన రూ.10 కోట్లతో ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు తరగతి గదులు, హాస్టళ్ళు పునరుద్ధరిస్తామని, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, జియో ఇన్ఫర్మేటిక్స్, ఆక్వా కల్చర్ వంటి కోర్సుల ప్రయోగశాలలకు ఖర్చు చేస్తామని, డిజిటల్ రిసోర్స్ సెంటర్‌ను స్థాపించడానికి, ఆన్‌లైన్ లెయర్, టీచింగ్, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్, విద్యార్థులకు ఉపాధి కల్పించడానికి, అల్యూమిని కనెక్ట్ పోర్టల్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

**ఫిబ్రవరి 26 :** ఈ నెల 28,29 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లాలో పెనుగొండలోని ఎస్.వి.కె.పి. %డ% డా. కె.యస్. రాజు ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల లో తెలుగు భాషా సాహిత్యాలపై రెండురోజులపాటు అంతర్జాతీయసదస్సు జరుగుతుందని, ఉపకులపతి ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాడు తెలిపారు. ఈ సదస్సుకు ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా తనకు , సమాపనోత్సవానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ కు ఎస్.వి.కె.పి. %డ% డా. కె.యస్. రాజు ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల డా. వై.వి.వి. అప్పారావులు, తెలుగు సంపద ప్రధాన సలహాదారు డా. మూర్తి రేమెళ్ల, మహర్షి సాత్యవత్యేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామమోహన రావు, సదస్సు కన్వీనర్ డా. కె.వి.యన్.డి.వరప్రసాద్ లు ఆహ్వానించారని వీసీ తెలిపారు.

**ఫిబ్రవరి 27 :** ప్రపంచంలోని ఎక్కువ మంది యవత ఉన్న భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని, దేశాభివృద్ధిలో యువత కీలక పాత్రను పోషించాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. సెమినార్ హాల్ లో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో యువ సంవాద్ - భారతదేశంఏ2047 కార్యక్రమాన్ని నిర్వహించారు.




సైన్స్ డే సెలబ్రేషన్స్

**ఫిబ్రవరి 28 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. విక్సిత్ భారత్ కోసం స్వదేశీ సాంకేతికత అనే థీమ్ తో నిర్వహించిన కార్యక్రమాన్ని అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. నన్నయ విగ్రహానికి, సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మార్చి 1 :** ఆల్ ఇండియా అండ్ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు ప్రతిభ కనబరచి రెండు బ్రాంజ్ మెడల్స్ ను సాధించారని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు బైరెడ్డి రాజేశ్వరి, బైరెడ్డి చంద్రిక లు ఆల్ ఇండియా అండ్ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో చక్కని ప్రతిభ కనబరచి బ్రాంజ్ మెడల్స్ సాధించారని అన్నారు. ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 45 కేజీల వెయిట్ కేటగిరిలో బైరెడ్డి రాజేశ్వరి, ఖేలో ఇండియా పోటీల్లో 49 కేజీల కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించిన బైరెడ్డి చంద్రిక లను అభినందించారు.

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సహాయ ఆచార్యులు ఆర్.సాంబశివరావు కు డాక్టరేట్ ను అందజేసి వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు. ద్రవిడ విశ్వవిద్యాలయం విద్యాశాఖలో ఆచార్య ఎల్.కె.ఎం.బాబురావు పర్యావేకణలో ఆర్.సాంబశివరావు పరిశోధనను పూర్తి చేసి డాక్టరేట్ ను అందుకున్నారు.

**మార్చి 2 :** దివాన్ చెరువు లోని సచివాలయం -2, ఎస్. సి. పేటలో అదికవి నన్నయ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ -1 స్పెషల్ క్యాంప్ ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా. పి. విజయ నిర్మల, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నన్నయలో రూ.37.78 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన వీసీ
వీసీ పద్మరాజు కృషిని ప్రశంసిస్తున్న విశ్వవిద్యాలయ అధికారులు

**మార్చి 6 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయమని, రాజమహేంద్రవరం కాకినాడ ప్రాంగణాలలో రూ. 37.78 కోట్లతో అభివృద్ధి పనులకు పూజాకార్యక్రమాలు నిర్వహించామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. బుధవారం ఉదయం కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లోని రూ.3 కోట్లతో రోడ్ల నిర్మాణానికి, రూ. 4.5 కోట్లతో నూతన మహిళా వసతి గృహ నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించారు. అలాగే రాజమహేంద్రవరం క్యాంపస్ లో చాలా కాలంగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను రూ.30.28 కోట్లతో పున:ప్రారంభించడానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మరియు విశ్వవిద్యాలయ అధికారులు హాజరై సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ క్యాంపస్ లోని రూ.37.78 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని అన్నారు. కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లోని రూ.3 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామని, రూ. 4.5 కోట్లతో నూతన మహిళా వసతిగృహం నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే రాజమహేంద్రవరం క్యాంపస్ లోని చాలా కాలంగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను పున:ప్రారంభించడానికి పూజలు నిర్వహించామని తెలిపారు. రాజమహేంద్రవరం క్యాంపస్ లో రూ.30.28 కోట్ల పనులు నిర్వహిస్తున్నామన్నారు. భవన పున:నిర్మాణ పనుల వివరాలను తెలియజేస్తూ రూ.20.05 కోట్లతో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం, రూ.8.25 కోట్లతో ఎగ్జామినేషన్ భవనం, రూ.1.90 కోట్లతో స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ భవన పున:నిర్మాణాలు మరియు రూ.8.3 లక్షలతో పార్కింగ్ షెడ్ నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నిధులతో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.) వారిచే పున:నిర్మాణ పనులు జరుగుతాయని తెలియజేసారు. పూజలు నిర్వహించి ప్రారంభించిన అన్ని పనులు వేగవంతంగా పూర్తి చేసి అనుకున్న సమయానికి భవనాలు అందించాలని కాంట్రాక్టర్ల లను కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి వీసీ పద్మరాజు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, యూనివర్సిటీ ఇంజనీర్లు డా.కె.నూకరత్నం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.దీప్తి, ఈసీ మెంబర్ గంధం నారాయణరావు, ఎ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఈఈ జయకర్, ఆర్.అండ్.బి డీఈ మధుసుధనరావు, ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఅర్డినేటర్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.




ఉమెన్స్ డే సెలబ్రేషన్స్

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**మార్చి 7 :** ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, తూర్పుగోదావరి జిల్లా కోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె. ప్రత్యూష కుమారి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ కూచిపూడి డిప్లమా కోర్సు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు మరియు రంపచోడవరం డిగ్రీ కళాశాల విద్యార్థుల జానపద నృత్య ప్రదర్శన, యోగా, థింసా నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.కె.నూకరత్నం కార్యక్రమాలను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ లో ఫారన్ లాంగ్వేజ్ కోర్సు స్పానిష్ ను బోధించడానికి దివ్యాంగురాలైన శివాని ని నియమిస్తూ వీసీ ఆచార్య కె.పద్మరాజు ఉత్తర్వులు అందజేశారు.

**మార్చి 15 :** నన్నయ యూనివర్సిటీలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్' అంశాలపై ఎస్ ఆర్ టి సన్రైస్ టెక్ ఐకాన్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్టర్ ఆచార్య జి సుధాకర్ హాజరై నేటి ఆధునిక సాంకేతిక యుగంలో టెక్నాలజీ యొక్క ఆవశ్యకత ఎంతో పెరిగిందని అన్నారు.

**మార్చి 16 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు కుసుమ ధర్మన్న కళాపీఠం హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో విశ్వవిద్యాలయ తెలుగుశాఖ నిర్వహణలో తెలుగు జాతీయ సదస్సు, కవి సమ్మేళనం మరియు కుసుమ ధర్మన్న సాహితీ పురస్కారాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై ఉపన్యసించారు. రాజమహేంద్రవరం కేంద్రంగా తెలుగు సాహిత్యం దేదిప్యమానంగా వెలుగొందిన వెయ్యేళ్ళ సాహిత్య నేపధ్యాన్ని ప్రస్తావించారు. డా.తరపట్లకు కుసుమ ధర్మన్న సాహితీ సేవ పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు.

**మార్చి 18 :** ఆల్ ఇండియా యూనివర్సిటీస్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి సిహెచ్ దినేష్ కాంస్య పథకాన్ని సాధించారని విసి ఆచార్య కె పద్మరాజు తెలిపారు. విశ్వవిద్యాలయంలో దినేష్ కు కాంస్య పతకాన్ని ప్రదానం చేసి అభినందించిన వీసీ పద్మరాజు వివరాలు తెలియజేశారు.

**మార్చి 27 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో 'మూడ్స్ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఫర్ టీచర్స్ ప్రొఫిషనల్ గ్రోత్ అండ్ గ్రోబల్ రికగ్నేషన్' అంశాలపై ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. బుధవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, రిసోర్స్ పర్సన్ గా జె.ఎన్.టి.యు.కె. మ్యాథమెటిక్స్ విభాగాధిపతి ఆచార్య వి. రవింద్రనాథ్, యూనివర్సిటీ ట్రైనింగ్ ఆఫీసర్ డా.టి.హైమావతి హాజరయ్యారు.

**మార్చి 28 :** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్ ఛాంపియన్షిప్ 2023-24 లో ఆదికవి నన్నయ యూనివర్సిటీకి గోల్డ్ మెడల్ దక్కిందని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. యూనివర్సిటీలో గురువారం బెస్ట్ ఫిజిక్ లో గోల్డ్ మెడల్ సాధించిన కోడూరి పవన్ కుమార్ కు వీసీ పద్మరాజు మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు.

**ఏప్రిల్ 3 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్ కొత్తపూడి శ్రీనివాసరావు పదవీ విరమణ కార్యక్రమంలో బుధవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఘనంగా జరిగింది. యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు ఎఫ్.ఓ శ్రీనివాసరావు సేవలను ప్రశంసించి అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 37 సంవత్సరాలు ప్రభుత్వ ఖజానా అధికారి బాధ్యతలలో శ్రీనివాసరావు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు.

**ఏప్రిల్ 4 :** 'ది ఫిలాసఫీ ఆఫ్ అడ్జస్ట్‌మెంట్, యాంగ్జయిటీ అండ్ అకడమిక్ అచీవ్‌మెంట్' పుస్తకాన్ని వీసీ ఆచార్య కె పద్మరాజు ఆవిష్కరించి, గ్రంధకర్త డాక్టర్ కొండ్రు సుబ్బారావును అభినందించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుబ్బారావు మరియు డా.కొయ్యలమూడి రాధ 'ది ఫిలాసఫీ ఆఫ్ అడ్జస్ట్‌మెంట్, యాంగ్జయిటీ అండ్ అకడమిక్ అచీవ్‌మెంట్' పుస్తకాన్ని రచించారని తెలిపారు.

**ఏప్రిల్ 5 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాలులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విసి పద్మరాజు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఏప్రిల్ 6 :** టి.సి.ఎస్ లో ఉద్యోగానికి సంబంధించిన ప్రవేశ పరీక్షను ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్లేస్మెంట్ సెల్ మరియు వికాస సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రెండు వందల మంది విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాసారు.

**ఏప్రిల్ 7 :** యూనివర్సిటీ ఈసీ హాల్ లో క్వాంటమ్ కంప్యూటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిసోర్స్ పర్సన్ గా సిగ్నియోన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరామ్ జయసింహ, విశ్వవిద్యాలయ అధికారులు మరియు ఫిజిక్స్ విభాగ అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు.

**ఏప్రిల్ 8 :** ఆల్ ఇండియా యూనివర్సిటీస్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీకి కాంస్య పథకాన్ని సాధించిన సిహెచ్ దినేష్ కు రూ.20వేలు నగదు బహుమతిని వీసీ ఆచార్య కె పద్మరాజు అందజేశారు.

**ఏప్రిల్ 12 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగంలో డాఎం సి. హెచ్ శ్రీనివాసులు పర్యవేక్షణలో పరిశోధన చేసిన రీసెర్చ్ స్కాలర్ డి.వి.ఎస్.ఎస్. ఆర్. మూర్తి కి వైస్ ఛాన్సలర్ కె పద్మరాజు పిహెచ్.డీ ప్రదానం చేశారు.

**ఏప్రిల్ 14 :** ప్రపంచంలోని అన్ని దేశాలలో కొనియాడబడుతున్న మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అందరివాడు అని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఆదివారం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం ఆవరణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
డాక్టర్ వినయ్ సుంకర జయంతి సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ హెల్త్ సెంటర్ లో వినయ్ సుంకర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఏప్రిల్ 20 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ద్వారా శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వీసీ ఆచార్య కె పద్మరాజు తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంతో పాటు శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరంలో 50 సీట్లు చొప్పున కోర్సును అందిస్తున్నామన్నారు.



**ఘనంగా నన్నయ యూనివర్సిటీ ఫౌండేషన్ డే**

**ఏప్రిల్ 22** : ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫౌండేషన్ డే వేడుకలను సోమవారం యూనివర్సిటీ కన్వేన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఫౌండేషన్ డే సందర్భంగా విక్షిత్ భారత్ థీమ్ కార్యక్రమాలను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. ఉదయం 09.00 గంటల నుండి 10.30 వరకు శ్రీరాపర్తి రామ ఇన్సిట్యూట్ ఆఫ్ కానవరం వారిచే ఆరోగ్యవంతమైన జీవనంలో యోగ పాత్రను వివరించి యోగాసనాలు వేయించారు. 11.30 నుండి 01.00 వరకు విక్సిత్ భారత్ ఏ2047 థీమ్ ఓరియెంటెడ్ డ్యాన్స్, మైమ్, స్కిట్స్ లను క్యాంపస్ విద్యార్థులు మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించారు. 02.30 నుండి 04.00 గంటల వరకు జరిగిన వర్క్ షాప్ లో రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ సి.ఎస్.ఐ.ఆర్. నేషనల్ ఫిజికల్ ల్యాబరేటరీ డా.జి.భగవాన్ నారాయణ రీసెర్చ్ మెథడాలజీ పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో ఉపన్యసించారు. 04.00 నుండి 05.30 వరకు ఫౌండేషన్ డే ప్రోగ్రామ్స్ నిర్వహించారు. ఫౌండేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశిష్ట అతిథి సి.టి.ఆర్.ఐ. డైరెక్టర్ ఎం.శేషుమాధవ్ హాజరయ్యారు.

**ఏప్రిల్ 24 :** యూనివర్సిటిలో ఖేలో ఇండియా వర్క్స్ ను పరిశీలించడానికి యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధులు హాజరయ్యారు. బుధవారం యూనివర్సిటీలోని ఖేలో ఇండియా నిధులతో జరుగుతున్న రూ. 8.30 కోట్లతో నిర్మాణంలోనున్న మల్టిపర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించారు.

**ఏప్రిల్ 28** : రాజమహేంద్రవరం పరిధిలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ పరీక్షా కేంద్రాలను వీసీ ఆచార్య కె పద్మరాజు పరిశీలించారు. రాజమహేంద్రవరం పరిధిలో 6854 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 5452 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రీజనల్ కోఆర్డినేటర్ ఆచార్య వై శ్రీనివాసరావు, అసిస్టెంట్ రీజనల్ కోఆర్డినేటర్ ఎస్. లింగారెడ్డి తదితరులు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

**మే 2 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం ప్రాంగణంలో ఎంఎస్సీ జియోఇన్ఫర్మేటిక్స్ కోర్సును ప్రారంభిస్తున్నామని, ఏపీ పీజీ సెట్ ద్వారా విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశం పొందవచ్చునని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు.

**మే 7 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎన్.సి.సి యూనిట్ ఏర్పాటు చేయాలని వీసీ పద్మరాజు కోరారు. యూనివర్సిటీలో వీసీ పద్మరాజు ను ఎన్.సి.సి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ కాకినాడకు చెందిన కల్నల్ సభ్య సచి దాస్, గ్రూప్ కమాండర్, కల్నల్ సి.కె. నాయక్, అడ్మినిస్టరేటివ్ ఆఫీసర్, లె. కల్నల్ అనిల్ మెహ్రా, ట్రైనింగ్ ఆఫీసర్ కలిసారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో ఎన్.సి.సి. యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను వీసీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, యూనివర్సిటీ ఏఓ కల్నల్ బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నన్నయ వర్సిటీ తో ఒప్పందం... అందరికీ ప్రయోజనం

నేటి ఆధునిక కాలంలో సాంకేతికత రోజుకో రకంగా మారుతోంది. దానికి తగినట్లే మార్కెట్ అవసరాలు, ఇతర అంశాలు వేగంగా మారుతున్నాయి. వాటిని అందిపుచ్చుకుంటేనే చక్కని కొలువులు దొరుకుతాయి. గతంలో చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగంలో చేరి పని నేర్చుకునేవారు. ఇప్పుడు చదువుకుంటూనే సంబంధిత రంగంలో నైపుణ్యం సంపాదిస్తున్నారు. సంస్థలు సైతం అలాంటి వారినే ఎంపిక చేసుకుంటున్నాయి. దానికి అనుగుణంగానే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ)లు కుదుర్చుకుని విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చుతోంది. వీటి ద్వారా ఆయా సంస్థలకు వెళ్లి ప్రాజెక్టులు రూపొందించడానికి అక్కడి ఉద్యోగులు సహకరిస్తారు. పరిశ్రమకు సంబంధించిన ఎలాంటి పరిశోధన పరమైన అంశం కావాల్సి వచ్చినా అధ్యాపకులు, విద్యార్థులు సహాయపడతారు.




**ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డుతో ఎంవోయూ**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక అందించేందుకు ఇన్ఫోసిస్ తో ఈ ఒప్పందం 16:10 2003న కుదుర్చుకున్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయం తో పాటు అనుబంధ కళాశాలలకు సైతం ప్రయోజనం కలగనుంది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్ట్ లో 20 వేల కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఎంఓయూ ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులలో రిజిస్ట్రేషన్ చేయించుకుని శిక్షణ పొందొచ్చు. శిక్షణ పూర్తయిన వారికి సంస్థ సర్టిఫికెట్స్ అందజేస్తుంది. వాటి ద్వారా బయట మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఈ కోర్సులు చేయడం ద్వారా మిగిలిన వారి కంటే సాంకేతికంగా ఉన్నతంగా ఉంటారు.

**సీ.ఎస్.ఐ.ఆర్., సీ.ఎఫ్.టీ.ఆర్.ఐ. ఎంవోయూ**




కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్.), సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సి.ఎఫ్.టి.ఆర్.ఐ. – మైసూరు)తో 28.10.3023న కుదుర్చుకున్న ఈ ఒప్పందుతో ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థులకు నూతన విషయాలు ప్రాక్టికల్గా అర్థమవుతాయి. నాణ్యమైన ఆరోగ్యవంతమైన జీవనంలో ఆహారం కీలకపాత్ర పోషిస్తుంది. ఈ ఎంఓయూ ద్వారా రెండు సంవత్సరాల ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సు అందుబాటులోకి వచ్చింది ప్రోగ్రామ్ రూపకల్పన కోసం నిపుణులను బీవోఎస్ కి నామినేట్ చేయడం, అతిథి ఉపన్యాసాలు నిర్వహించడం, చెల్లింపు ప్రాతిపదికన విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ ఆఫర్ చేయడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయి.




**సీ.టీ.ఆర్.ఐ. ఎంవోయూ**

కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ (పీటీఆర్ ఐ)తో 16.11.2023న కుదుర్చుకున్న ఈ ఎంవోయూతో విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనాలు చేకూరుతాయి. వ్యవసాయ పరంగా అనేక ప్రాజెక్టుల రూపకల్పనకు అవకాశం కలుగుతుంది. విద్య, పరిశోధనా ప్రాజెక్టుల వంటి అంశాల్లో పని చేయవచ్చు. సీ.టీ.ఆర్.ఐ. ఆధ్వర్యంలో నన్నయ విశ్వవిద్యాలయం అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు నిర్వహించనున్నారు.



**21స్ట్ సెంచరీ సంస్థతో ఎంవోయూ**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు గ్రూప్–%××% పోటీ పరీక్షలకు శిక్షణ అందించేందుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు 21స్ట్ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ మధ్య అవగాహన ఒప్పందాన్ని 19.01.2024న పునరుద్దరించారు. ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు గ్రూప్–%××% పోటీ పరీక్షలకు సంబంధించి శిక్షణ అందించేందుకు 21స్ట్ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ముందుకు వచ్చారు. దీనిలో శిక్షణ తీసుకున్న విద్యార్థులలో ఐదుగురు నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు గ్రూప్ 2 పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.



**జీఎస్ఎల్ ఎంవోయూ...**

జీఎస్ఎల్ వైద్య విద్యా సంస్థతో 23.11.023న ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆసక్తి గల నన్నయ విద్యార్థులకు జీఎస్ఎల్ వైద్య విద్యా సంస్థలో యోగా డిప్లొమా, యోగా పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తుంది. ఎంపీఈడీ కోసం ఫిజియోథెరపీ ల్యాబ్ శిక్షణ ఇస్తారు. నన్నయ విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి వైద్య చికిత్సలకు సంబంధించిన రాయితీని కల్పిస్తారు.



రెండు సంస్థల మధ్య ఒప్పందం వినూత్న ఆలోచనలకు, నూతన ఆవిష్కరణలకు, ఎన్నో ప్రయోజనాలకు కారణం అవుతుంది. వీసీ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ, అందరినీ భాగస్వామ్యం చేస్తున్నాం. ప్రముఖ సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకోవడం ద్వారా నన్నయ విశ్వవిద్యాలయం ఎన్నో ప్రయోజనాలను పొందుతుంది. ఇటీవల కాలంలో ట్రెండింగ్ లో ఉన్న చాట్ జీపీటీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఆటోమేషన్, ఎనలిటిక్స్ బ్లాక్ చైన్, బిగ్ డేటా, సి లాంగ్వేజ్, సైబర్ సెక్యూరిటీ, కోడింగ్, డేటా సైన్స్, ఎడ్జ్ కంప్లీటింగ్ వంటి టెక్నాలజీలపై పట్టు సాధించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థుల ప్రయోజనార్థం భవిష్యత్తులో మరిన్ని సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తాం.

**ఆచార్య కె.పద్మరాజు**
**ఉపకులపతి, నన్నయ విశ్వవిద్యాలయం**

# విలువైన మన ఓటు మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ రూపురేఖలు పౌరుల నిర్ణయం పై ఆధారపడి ఉంటాయి.

ఓటర్లను ఓట్ల కోసం అనేక విధాలుగా ప్రభావితం చేసి ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులే ఉన్నారు కానీ ప్రజల కొరకు పనిచేసే నాయకులు ఒక్కరూ లేరు.

ఓటర్లను ప్రభావితం చేయడం కొరకు రాజకీయ నాయకులు అనేక రకాలుగా ప్రలోభాలకు ప్రభావితం చేస్తున్నారు. కులం, మతం ,ధనం ,మద్యం ,ఖరీదైన బహుమతులు, మొదలగు వంటి అంశాలను ఓటర్ల పై ప్రభావితం చేస్తున్నారు .ప్రజలు వీటికి ఆకర్షితులై వారి విలువైన ఓటుని అమ్ముకోవడానికి సిద్ధపడుతున్నారు. అసమర్థత గల నాయకులను ఎన్నుకుంటున్నారు.

దేశంలో ఇంకా పేదరికం, నిరుద్యోగం ,ఆదాయ వ్యత్యాసాలు ,తక్కువ జీవన ప్రమాణ స్థాయి ,నాసిరకం విద్యా, వంటివి నిత్యం తాండవం చేస్తున్నాయి అంటే అది ఎవరి తప్పు? పాలకులద, ప్రజలదా? అనేది మనం అర్థం చేసుకోవాలి.

పౌరులు ఎన్నికల సమయంలో ధనం ,మద్యం ,కులం ,మతం, వంటి వాటికి లోబడకుండా నిజాయితీగా ఓటు వేసి మంచి నాయకుడిని ఎన్నుకోండి .. మనదేశంలో నిరుద్యోగం ఉంటుందా? అవినీతి ఉంటుందా? పేదరికం ఉంటుందా ?నాసిరకం విద్యా ఉంటుందా? మూఢనమ్మకాలు ఉంటాయా?ఇటువంటి అంశాలకు చోటుఉంటుందా? ఉండదు.

కొంతమంది చదువుకున్న యువత వారు చైతన్యవంతులై ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి “ఓటుకు నోటు తీసుకోవడం నేరం “దాని వలన ఎన్నో నష్టాలు ఉంటాయని అని వివరిస్తూ ఉంటారు. కొంతమంది పెద్దలు వారి ప్రశ్నకు




సమాధానంగా ఓట్లకు డబ్బులు ఇస్తుంటే తీసుకోము అని వెనక్కి తిరిగి ఇచ్చేస్తే ఆ డబ్బు అసలైన నాయకుడికి చేరుతుందా ?లేదు కదా ?మధ్యవర్తులే తినేస్తారు అని సమాధానం చెబుతున్నారు

నాకు తెలిసిన ఒక రాజకీయ నాయకుడిని అడిగా మీరు ఎన్నికల సమయంలో డబ్బులు ఇస్తున్నారు ఇవ్వడం నేరం అని మీకు తెలుసు అయినా ఎందుకు ఇస్తున్నారు? అని ప్రశ్నించాను. అప్పుడు ఆ రాజకీయ నాయకుడు అంటూ.. ఈప్రజలు చాలా దుర్మార్గులు ధనం తీసుకోకుండా ఓట్లు వేయరు కష్టపడకుండానే అన్నీ ఉచితాలు కావాలని భావిస్తారు. ఏదైనా చిన్న మీటింగ్ పెట్టుకుందాం రండి అంటే మేము రావాలంటే మనిషికి 500 ఇవ్వాలి, మాంసాహారంతో భోజనాలు పెట్టాలి, మద్యం పోయాలి, అలా అయితేనే వస్తాం అంటున్నారు. నేను డబ్బు పంచకుండా ఉంటే వాళ్ళు నాకు ఓట్లు వేయరు. నేను విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తిని పెద్దయ్యాక మంచి నాయకుడిగా ప్రజలకు సేవ చేయాలనుకునే వాడిని ఈ రాజకీయాల్లోకి ప్రవేశించాను. అటువంటి నన్నే ప్రజలు మార్చేశారు. నేను అధికారంలోకి రావడం కోసం ఎన్నో కోట్ల రూపాయలు అప్పులు చేసి ఖర్చు పెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత చట్టబద్ధంగా నిజాయితీగా పనిచేస్తే ఆ అప్పులు ఎలా తీరతాయి? అని నన్ను ప్రశ్నించెను.

గత పది సంవత్సరాలుగా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల బదులు ప్రజలకు ఉచితాలు ఇవ్వడం మొదలుపెట్టాయి. దీని ద్వారా ప్రజలను ప్రభుత్వాలే సోమరులుగా తయారు చేస్తున్నాయి.

సంక్షేమ పథకాలు వేరు ఉచితాలు వేరు ఉదాహరణకు ఒక గ్రామంలో చిన్న పరిశ్రమలు పెట్టి అక్కడున్న ప్రజలకు ఉపాధి ,ఉద్యోగిత కల్పించినట్లయితే దానిని సంక్షేమం అనవచ్చు. దినిద్వారా ప్రభుత్వాలకు ఆదాయం సమకూరుతుంది ప్రజలకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయి తద్వారా మెరుగైన జీవన ప్రమాణ స్థాయి వస్తుంది. దీనిని సంక్షేమం అంటారు. అదే ప్రభుత్వాలు ఉచితాలు ఇవ్వడం ద్వారా ప్రజలు ఆ ఉచితల కోసంమే ఎదురు చూస్తూ ఉంటారు. ప్రభుత్వాలు ఇలా ఎంతకాలం ఉచితాలు ఇస్తూ వస్తాయి ఈ ఉచితల వలన దేశ ఆర్థిక వ్యవస్థ తిరుగమనంలో కూరుకుపోతుంది అని రాజకీయ నాయకులకు తెలుసు దేశ ఆర్థిక వ్యవస్థ ఏమైపోతేనే వారికి వారే పదవులు ముఖ్యం భవిష్యత్ తరాల గూర్చి ఆలోచించవలసిన అవసరం వారికేమి? ప్రజలకు సేవ చేసే రాజకీయ నాయకులు ఈరోజుల్లో చాలా అరుదుగా కనిపిస్తున్నారు. అటువంటి నాయకులు ఆసక్తిగా ముందుకొచ్చిన ప్రజలు ఓట్లు వేసే తట్టు లేరు. ఆలోచించి ఓటు వేయండి మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అందుకే అన్ని విధాలుగా బాధ్యత గల పౌరులుగా మంచి నాయకులను ఎన్నుకుందాం ప్రతి ఓటరు తమ హక్కును ఎటువంటి ప్రలోభాలకు పాల్పడకుండా నిజాయితీగా, నిష్పక్షపాతంగా మంచి నాయకులను మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం.

- ఏ. జె. ఎస్. దీప్తి
డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్




## మంచిమాట



విశ్వాసం, ఋజువర్తనం, శ్రద్ధాభక్తులు ఉన్నంతవరకు విజయం కలగడం ఖాయం.


So long as you have faith and honesty and devotion, everything will prosper.

- స్వామి వివేకానంద

# అమ్మకు ప్రేమతో....

అమ్మ అంటే పుడమికి ప్రతిరూపం !
అమ్మ ఉంటే పసిపిల్లలుకు “ధైర్యం
అమ్మ అంటేనే కుటుంబానికి “కర్తవ్యం “
అమ్మ అంటేనే కోటి ఆశలకు ముందు అడుగు “ఆశయం “
ధైర్యం, కర్తవ్యం, ఆశయం, అనే పదాలను “ఉగ్గిపాలతో “ రంగరించి, తేనే అనే ప్రేమతో నా చిరుగొంతులో పోసి...
బ్రతుకుటకు ధైర్యాన్ని, సాధించుటకు కర్తవ్యన్ని,
జీవితంలో నిలబడుటకు బలమైన ఒక ఆశయాన్ని,
నాలో చిగురించే వింతలుగా వికసించేలా చేస్తూ, నలుగురికి “ఆదర్శవనీతగా “
“తొలిమెట్టు “ మీద నన్ను నిలబెట్టిన అమ్మ ప్రేమకు
నా జోహారులు.
“అపురూపమైన అమ్మ ప్రేమను గ్రహిస్తూ తీసుకో, ఎదుటవారికి మార్గదర్శంగా మారుతూ, మాన జీవితాలను ముందుకు నడిపించుకోవడమే తల్లి ఇస్తున్న గొప్ప సందేశం”ప్రేమ సందేశం!!”
అమ్మను ప్రేమిస్తూ....

- గురిందపల్లి రాణిశ్రీ
ఎంఏ ఎకనామిక్స్, ANUR



## అమ్మా...!!
## - మాతృ దినోత్సవం
### (మే రెండవ ఆదివారం)

అమ్మా అనే రెండక్షరాల లోనే ఉంది అనురాగం, మమకారం
అమ్మ తన ప్రాణాన్ని పణంగా పెట్టి మనకు జన్మనిస్తుంది
మమకారాన్ని అంత తన ప్రేమతో రంగరించి గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుంది
అందుకే అమ్మే నా ప్రాణం
అమ్మే నా తొలి గురువు,తొలి స్నేహితురాలు
మనం పూచే పువ్వులం అయితే మనకు అందే నీరు లాంటిది అమ్మ
మనం వేసే ప్రతీ అడుగుకు రక్షణగా ఉంటుంది
మన ఆనందమే తన సంతోషంగా,మన బాధ తన దుఃఖంగా,మన భవిష్యత్తే తన లక్ష్యంగా,మన పుట్టుక నుండి మరణం వరకు మన ఆలనాపాలనా చూకుంటుంది అమ్మ
మన జీవిత గమనానికి దిక్సూచి లాగ ఉంటుంది
ఈ భూమిపైన వెలిచిన కనిపించే దైవం అమ్మే కదా..
అమ్మ ఓర్పుకు,సహనానికి,ప్రేమకీ, త్యాగానికి,నేర్పుకు ప్రతిరూపం
స్త్రీ మూర్తి తెగువకి చిరునామా అమ్మ
ఇన్ని త్యాగాలకి ప్రతిరూపం అయిన అమ్మకి ఏమి ఇచ్చి ఋణం తీర్చుకోగలము
అమ్మ సంతోషంగా ఉంటే చాలు
నాకు ఈ జన్మకి ఇదే చాలు

- బి.సుశాంత్ కుమార్

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in